క్లుప్తంగా

'ఉపాధి హామీ'ని నిర్వీర్యం చేసే కుట్ర

బూర్గంపాడు: కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు దశలవారీగా కుట్ర చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు ఆరోపించారు. సారపాకలో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలతో శనివారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. కేంద్రం ఉపాధిహామీ పథకానికి ప్రతిఏటా నిధులు తగ్గిస్తూ.. కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. పథకంపై కేంద్రం కుట్రలను తిప్పికొట్టేందుకు కూలీలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. సమావేశంలో తమ్మిశెట్టి వీరమ్మ, విజయలక్ష్మి, రమణ, లక్ష్మణ్, రాందాస్, ధనలక్ష్మి, ప్రసన్న, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత పోటీల్లో బంగారు పతకం


పసుమర్తి శిల్ప

చంద్రుగొండ: జాతీయ స్థాయి ఆన్‌లైన్ భగవద్గీత కంఠస్థ పోటీల్లో చంద్రుగొండ గ్రామానికి చెందిన పసుమర్తి శిల్ప బంగారు పతకం సాధించింది. ఈ నెల కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు సత్యానందస్వామి దత్తపీఠం ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించింది. భగవద్గీత 18 అధ్యాయాలు 700 శ్లోకాలు కంఠస్థంగా చదివి అబ్బురపరిచింది. ఏప్రిల్ 2వ తేదీన హైదరాబాదులో నిర్వహించే కార్యక్రమంలో సచ్చిదానంద స్వామి చేతులమీదుగా ఆమెకు బంగారు పతకం అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారని ఆమె శనివారం చెప్పారు.

సీఎంకు ధన్యవాదాలు


ప్రసాదం ఇచ్చి ధన్యవాదాలు తెలుపుతున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరుటౌన్: పినపాక నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు నిధులు కేటాయింపును హర్షిస్తూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో సీఎంను కలిసిన ఎమ్మెల్యే పాయం.. ఆయనతో భేటీ అయ్యారు. ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని పలు సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

వెంగళరాయ సాగర్ పరిస్థితిని విన్నవించండి

చంద్రుగొండ: మండలంలోని సీతాయిగూడెంలోని వెంగళరాయసాగర్ శిథిలావస్థ దుస్థితిని జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులకు తెలియజేయాలని మాజీ మంత్రి జలగం ప్రసాదరావు రైతులకు సూచించారు. సీతాయిగూడెంలోని వెంగళరాయసాగర్ పరిశీలించేందుకు ఈ నెల 17వ తేదీన జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషనర్ హుసేన్‌నాయక్ సందర్శించనున్నారు. ఈ క్రమంలో ప్రసాదరావు శనివారం ప్రాజెక్ట్ వద్దకు వచ్చి రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన ఇరిగేషన్ డీఈ కృష్ణశంకర్, ఏఈ నర్సింహారావు, ఆర్.అక్బర్‌లతో ఆయన మాట్లాడారు. వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై ధర్నా

అశ్వాపురం: మండల పరిధిలోని మనుబోతుల గూడెం, గొందిగూడెం కొత్తూరు, అమ్మగారిపల్లి గ్రామ పంచాయతీలలోని వేములూరు, నాగేశ్వరరావుగుంపు, సంతోష్‌గుంపు, మనుబోతులపాడు, ఐతయ్యగుంపు, మల్లయ్యగుంపు, గొందిగూడెం కొత్తూరు, గుండ్లమడుగు, అమ్మగారిపల్లి భీమయ్య గుంపు గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఎంపీఓ ముత్యాలరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, నాయకులు పొడియం నాగేశ్వరరావు, పవన్, సోడె ధర్మయ్య, లక్ష్మయ్య, బద్రి, భీమయ్య, ఎం.సీత, కె.సీత, వెంకమ్మ పాల్గొన్నారు.

డైలీ వేజ్ వర్కర్ల ఆందోళన

భద్రాచలంఅర్బన్: జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు గెజిట్ ప్రకారమే డైలీవేజ్ వర్కర్లకు వేతనాలు చెల్లించాలని, ఎస్టీఓలు తిరస్కరణకు గురైన జీతాల బిల్లును వెంటనే ఆమోదింపజేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి, డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్ డిమాండ్ చేశారు. శనివారం డైలీ వేజ్ వర్కర్లు ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సారెడ్డి, యూటీఎఫ్ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, డైలీవేజ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కౌసల్య, రాధా, మంగమ్మ, ముసలయ్య, సరోజిని, సమ్మక్క పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో పౌరసేవలు లేవా?

- అశ్వారావుపేట మున్సిపాలిటీగా మారి 45 రోజులు
- నేటికీ ప్రచురించని సేవల వివరాలు
- ఏయే సేవలు అందుతాయో తెలియక అయోమయం

మున్సిపాలిటీలో అందే సేవలు ఇవే..

1. ఆస్తిపన్ను, భవన ఆస్తిపన్ను మదింపు
2. ఖాళీగా ఉన్న భవన ఆస్తిపన్ను రాయితీ
3. ఆస్తి పన్ను పునఃసమీక్ష విన్నపం
4. అప్పీలు
5. ఆస్తి పన్ను మదింపు రిజిస్టరుకు సంబంధించి ధ్రువీకరణ ప్రతి
6. ఖాళీ స్థలాలపై పన్ను విధింపు
7. నీటి కుళాయి మంజూరు
8. వ్యాపార లైసెన్స్
9. వ్యాపార లైసెన్స్ రెన్యువల్
10. పేరు మార్పిడి
11. భవన అనుమతి ధ్రువీకరణ ప్రతి
12. మాస్టర్ ప్లాన్ ప్రకారం భూమి వినియోగ ధ్రువీకరణ ప్రతి
13. జనన ధ్రువీకరణ పత్రం
14. జనన ధ్రువీకరణ పత్రంలో శిశువు పేరు చేర్చడం
15. జనన ధ్రువీకరణ పత్రంలో శిశువు పేరు మార్చడం
16. జనన ధ్రువీకరణ పత్రంలో లభ్యంగా లేనట్లు ధ్రువీకరణ
17. మరణ ధ్రువీకరణ పత్రం
18. మరణ ధ్రువీకరణ పత్రంలో పేరు మార్చడం
19. మరణ ధ్రువీకరణ పత్రంలో లభ్యంగా లేనట్లు ధృవీకరణ
20. విద్యాసంస్థకు పారిశుద్ధ్య ధ్రువీకరణ పత్రం
21. అనుమతించబడిన ఇతర సర్వీసులు



ఇల్లెందు మున్సిపల్ కార్యాలయంలోని పౌరసేవా పత్రం

అశ్వారావుపేట: అశ్వారావుపేట మున్సిపాలిటీ ఏర్పాటై 45 రోజులవుతున్నా.. పౌరసేవా పత్రాన్ని కార్యాలయంలో ప్రచురించ లేదు. ప్రతి మున్సిపాలిటీలో ప్రజలకు అందే సేవలు, ఆయా దరఖాస్తుల పరిష్కారినికి పట్టే సమయాన్ని పట్టిక రూపంలో ప్రచురించాల్సి ఉంది. కొత్తగా ఏర్పాటైన అశ్వారావుపేట మున్సిపాలిటీలో ప్రజలకు ఏ సేవ ఎన్నిరోజులకు అందిస్తారో మున్సిపల్ అధికారులు అధికారికంగా ప్రకటించనే లేదు. గతంలో గ్రామపంచాయతీ సేవలు వేరుగా మండల పరిషత్ సేవలు వేరుగా ఉండేవి. మున్సిపాలిటీలో మండల పరిషత్ పాలన ఉండకపోవడం వల్ల అన్ని సేవలు ఇక్కడే లభిస్తాయి.

20 రకాల ప్రాథమిక సేవలతోపాటు ఇతర సేవలకు గాను ఎన్నిరోజుల్లో పరిష్కారం చూపగలరో వివరంగా కార్యాలయ గోడలపై రాసి ఉంచాల్సి ఉంది. దీనికి తోడు సంబంధిత అధికారి పేరు, ఫోన్ నంబరు, వెబ్‌సైట్ లింక్, ఉన్నతాధికారుల వివరాలు పొందరు పరచాల్సి ఉంది. కానీ ఇప్పటికీ పౌర సేవాపత్రం ప్రచురించకపోవడంతో ఏ సేవలకు మున్సిపాలిటీని ఆశ్రయించాలో తెలియక ప్రజలు తికమకపడుతున్నారు. తాగునీరు, వీధిలైట్ల సమస్యకే మున్సిపాలిటీనా అన్నట్లుగా స్థానికులు భావిస్తున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

దుమ్ముగూడెం: మండలంలోని చెరుపల్లి గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శనివారం శంకుస్థాపన చేశారు. ఆలయ ఆర్చి నిర్మాణం, పోతురాజు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


గ్రామ మహిళలతో ఎమ్మెల్యే వెంకట్రావు

నిర్మాణ పనులు చేపట్టాలి


కల్వర్టును పరిశీలిస్తున్న రేగా కాంతారావు, నాయకులు

దుమ్ముగూడెం: భద్రాచలం–వెంకటాపురం ప్రధాన రహదారి పనులు వెంటనే చేపట్టాలని, లేని పక్షంలో త్వరలో రహదారి నిర్బంధం చేపడతామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు హెచ్చరించారు. శనివారం మండలంలోని తూరుబాక గ్రామం దగ్గర కుంగిపోయిన కల్వర్టు ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే భద్రాచలం–వెంకటాపురం ప్రధాన రహదారి పూర్తిగా పాడైపోయి ప్రమాదాలకు కారణమౌతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. తూరుబాక గ్రామం వద్ద కల్వర్టు శిథిలమై అర్థ సంవత్సరం అవుతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. తక్షణమే రహదారి,కల్వర్టు నిర్మాణ చేపట్టాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మండల కన్వీనర్ కణితిరాముడు, కోకన్వీనర్ జానీ పాషా, సొసైటీ డైరెక్టర్ బొల్లి వెంకట్రావు, నాయకులు దామెర్ల శ్రీనివాస రావు, జుంజురి జయసింహ, మాజీ సర్పంచ్ భూక్యా చందు, మాజీ ఎంపీటీసీ మడకం రామారావు, కుమ్మరికుంట సూర్య, పాండ్రు రాంబాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చర్ల మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం


ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు

చర్ల: చర్ల(నూగూరు) వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి బాధ్యులు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెట్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు మార్కెట్ చైర్మన్‌గా ఇర్పా శ్రీను, వైస్ చైర్మన్‌గా పూనెం రాంబాబు, డైరెక్టర్లుగా కారం కన్నయ్య, శ్యామల సీత, ఉయికా వెంకటేశ్వరావు, కారం జోగారావు, బోదెబోయిన చంద్రయ్య, ఆలెం సత్యనారాయణ, పోశెట్టి గౌరయ్య, పాయం వెంకటరమణయ్య, పొడియం సింగయ్య, యాలం సాయితో డీఎంఓ, మార్కెట్ ఇన్‌చార్జ్ కార్యదర్శి ఎస్.నరేంద్ర ప్రమాణ స్వీకారం చేయించారు. తహసీల్దార్ ఎం.శ్రీనివాస్, టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాదరావు, మార్కెట్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి

దమ్మపేట: సీఎం రేవంత్ రెడ్డి, వీడియోలను మార్ఫింగ్ చేసి పరువు ప్రతిష్టలకు భంగం కలిగించేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షుడు ఈశ్వరప్రగడ నాగభూషణం శనివారం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సాయికిషోర్ రెడ్డికి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ యువ నాయకులు చిన్నశెట్టి సురేష్, వినయ్ పాల్గొన్నారు.

నామా జన్మదిన వేడుకలు


దమ్మపేట: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను మండల కేంద్రం దమ్మపేటలో శనివారం ఘనంగా నిర్వహించారు. కేకును కట్ చేసి, అందరికీ మిఠాయిలను పంచారు. మాజీ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు దారా యుగంధర్, దొడ్డా రమేష్, గాజుబోయిన యేసు, అబ్దుల్ జిన్నా, ఉయ్యాల వెంకటేశ్వరరావు, బలుసు గోపి, బుడే పాల్గొన్నారు.

చంద్రుగొండ: మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కొడకండ్ల వెంకటరెడ్డి, దార వెంకటేశ్వరరావు, నరుకుళ్ళ సత్యనారాయణ, మెడా మోహన్‌రావు, భూపతి శ్రీనివాసరావు, సత్తి నాగేశ్వరరావు, సూరా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాజ్యాధికార సాధనే నివాళి

చర్ల: బహుజనులు రాజ్యాధికారం సాధించడమే కాన్షీరామ్ సాహెబ్‌కు తామిచ్చే ఘనమైన నివాళి అని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ తడికల శివకుమార్ అన్నారు. మాన్యశ్రీ కాన్షీరాం సాహెబ్ జయంతి కార్యక్రమం శనివారం చర్లలోని బీఎస్పీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కొండా కౌషిక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇన్‌చార్జ్ తడికల శివకుమార్.. కాన్షీరామ్ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడు కొండా చరణ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, చర్ల మండల ఇన్‌చార్జ్ సామల ప్రవీణ్, ఉపాధ్యక్షుడు చెన్నం మోహన్ కోశాధికారి పంబి కుమారి నాయకులు తోట మల్ల స్వామి, ఇమ్మానియేలు, లక్ష్మి, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: బీఎస్పీ వ్యవస్థాపకుడు, సామాజిక శాస్త్రవేత్త మాన్యశ్రీ కాన్షీరామ్ సాహెబ్ 91 జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో ములకపాడు సెంటర్‌లో కాన్సీరామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తుర్రం రాజు, మండల ఇన్‌చార్జ్ కొప్పుల నారాయణలు మాట్లాడారు. మండల ఉపాధ్యక్షుడు జక్కు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొండా ప్రవీణ్, రాజేష్ పాల్గొన్నారు.


చర్ల: కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నేడు విద్యుత్ అంతరాయం

బూర్గంపాడు: సారపాక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 7.30 గంటల నుంచి 9గంటల వరకు విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈ ఉపేందర్ తెలిపారు. శనివారం ఓ ప్రకటనలో సారపాక-1 ఫీడర్‌లో విద్యుత్ లైన్ల మరమ్మతుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

డిపోలో మజ్జిగ పంపిణీ

భద్రాచలంఅర్బన్: భద్రాచలం ఆర్టీసీ డిపోలో శనివారం మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ తిరుపతి ప్రారంభించారు. వేసవి దృష్ట్యా ఉద్యోగులు తాగు నీటికి, దప్పికకు ఇబ్బందులు ఏర్పడకుండా ఉండేందుకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మేనేజర్ తెలిపారు. ఆర్టీసీ డిపో డ్రైవర్లు, కండక్టర్లు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీ మేనేజర్‌కు సన్మానం

మణుగూరుటౌన్: పీకేఓసీ ప్రాజెక్ట్ మేనేజర్‌గా పనిచేసి మందమర్రి ఏరియాకు ఏజెంట్‌గా పదోన్నతిపై వెళ్తున్న రాంబాబును హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ కొడిపల్లి శ్రీలత మాట్లాడుతూ.. రాంబాబు తీసుకోబోయే కొత్త బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు.

ఆర్థిక సాయం అందజేత

పినపాక: బొమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన కొమరం లాస్య చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయి అమ్మమ్మ వాళ్ళ ఇంటి దగ్గర ఉంటుండగా.. ఆ కుటుంబానికి తుడుం దెబ్బ నాయకులు వితరణ అందించారు. 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు, రూ.5వేల నగదు అందించారు. జనం కోసం మనం స్వచ్ఛంద సంస్థ సభ్యులు పదివేల నగదు వారికి అందజేశారు. సహాయం చేసిన వారిలో తుడుం దెబ్బ నాయకులు గొగ్గల అర్కె, కొమరం శీను, కోసం సారయ్య తదితరులు ఉన్నారు.

రిలే నిరాహార దీక్షలు

దమ్మపేట: ఎస్సీల వర్గీకరణ ప్రక్రియను వెంటనే చేపట్టాలని కోరుతూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కొలికపోగు కాంతారావు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ తరువాతే గ్రూప్స్ ఫలితాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొలికపోగు ముసలయ్య, రావూరి వీరయ్య, రాయల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ సమాజానికి క్షమాపణ చెప్పాలి

మణుగూరురూరల్: ఆదివాసీల ఆత్మగౌరవం దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసిన మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ఆదివాసీ సమాజానికి క్షమాపణ చెప్పాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు సోలం హరిశంకర్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డీకే అరుణ బోయ, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో కలపాలని పేర్కొనడం సమంజసం కాదన్నారు. సమావేశంలో నాయకులు మడి రమేష్, కంగాల ప్రవీణ్, మడకం ప్రవీణ్, గనిబోయిన రాము, గనిబోయిన నాగరాజు, గొగ్గల కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: బోయ, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేయడమంటే అసలైన ఎస్టీలను అంతం చేయడమేనని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు కుర్సం రవి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ బోయ, వాల్మీకీ కులాను ఎస్టీ జాబితాలో చేర్చాలనే వాదనపై ఆయన పై విధంగా స్పందించారు. ఎస్టీ జాబితాలో కలపండి అని మాట్లాడటం ఏమాత్రం సబబు కాదన్నారు.

తెరుచుకోని పల్లె దవాఖానా

దమ్మపేట: మండలంలోని చిన్నగొల్లగూడెం గ్రామంలో ఉన్న పల్లె దవాఖానా, శనివారం ఉదయం 10:30లు అవుతున్న తెరుచుకోకపోగా.. తలుపులకు తాళం వేసి ఉంది. ఈ దవాఖానాకు అతి సమీపంలోని పలు గ్రామాలకు వైద్య సేవలు అందించాలనే సదుద్దేశంతో దీనిని ఏర్పాటు చేసినప్పటికీ.. ఆ దిశగా వైద్య సేవలు అందడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వారంలో ఎన్ని రోజులు తెరుచుకుంటుంది, తెరిచినా ఎంత సమయం సిబ్బంది ఉంటారో అనే విషయాలు తెలియని పరిస్థితి నెలకొంది. ఈ పల్లె దవాఖానాపై అధికారుల సమగ్రమైన పర్యవేక్షణ లేకపోవడం ఈ పరిస్థితులకు తావిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.


చిన్నగొల్లగూడెం గ్రామంలో తాళం వేసి ఉన్న పల్లె దవాఖానా

రోడ్డు ఆక్రమణపై విచారణ


రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు

గుండాల: పంచాయతీ రహదారిని ఆక్రమించిన సంఘటనపై శనివారం జిల్లా అధికారులు విచారణ చేపట్టారు. ఆళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ఓ వ్యక్తి రోడ్డును ఆక్రమించినట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. కాగా ఈ విషయాన్ని ఓ వ్యక్తి సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టడంతో.. స్పందించిన జిల్లా కలెక్టర్.. డీపీఓ చంద్రమౌళిని రోడ్డుకు సంబంధించిన వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఈ మేరకు డీపీఓ చంద్రమౌళి, డీఎల్పీఓ రమణ శనివారం ఆళ్లపల్లిని సందర్శించారు. ప్రధాన సెంటర్‌లోని ఆక్రమణకు గురైన రోడ్డును పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ రోడ్డుకు సంబంధించిన కోర్టులో ఉందని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఆ రోడ్డుకు సంబంధించిన స్థలంపై పూర్తి వివరాలు తమకు అందించాలని సూచించినట్లు డీపీఓ తెలిపారు. ప్రస్తుతం కోర్టులో ఉన్నందున వారం రోజులలో విచారణ అనంతరం పూర్తి వివరాలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

జాతరలో టీవీ నటులు


నటులతో ఎమ్మెల్యే జారే దంపతులు

దమ్మపేట: మండల పరిధిలోని నాచారం గ్రామంలో గుట్టపై ఉన్న శ్రీజగదాంబ సహిత జయలింగేశ్వర స్వామి జాతర మహోత్సవంలో టీవీ నటులు శుక్రవారం రాత్రి సందడి చేశారు. జాతర సందర్భంగా ఆలయంలో వేకువజామునుండే అర్చన, హోమం, పూర్ణాహుతి తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. రాత్రి సమయంలో నటులైన రాఘవ, అశోక్, నాగి, ఫణి ప్రత్యేక కామెడీ ప్రోగ్రాంలు నిర్వహించి అలరించారు. కార్యక్రమానికి సతీసమేతంగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.. అలరించిన ఆయా నటులను అభినందించి, మెమెంటోలను అందజేశారు.

బీమా పథకాలపై అవగాహన

ములకలపల్లి: తపాలా శాఖ అందిస్తున్న ప్రమాద, ఆరోగ్య బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పాల్వంచ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ మాలోత్ వీరన్న సూచించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన బీమా పథకాల అవగాహనా సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడారు. అనంతరం గతంలో ప్రమాదబీమా చేసి, ప్రమాదంలో దెబ్బతిన్న ఇరువురు పాలసీదారులకు బీమా నగదు అందజేశారు. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ మేనేజర్ జగదీశ్, సబ్ పోస్ట్‌మాస్టర్ కిరణ్, జీపీ కార్యదర్శి రవి, బ్రాంచ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి వితరణ

దుమ్ముగూడెం: మండలంలోని నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు స్వర్గీయ రావులొజు సత్యనారాయణ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాంతి జూనియర్ కాలేజ్ ఖమ్మం పూర్వ విద్యార్థుల సంఘం సౌజన్యంతో 61మంది విద్యార్థులకు జామెట్రీ బాక్స్, స్కేలు, పెన్నులను ట్రస్ట్ ప్రతినిధి మహనాచారి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు దాతలను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమణ బొర్రయ్య, చిలకమర్రి శ్రీనివాస్, కృష్ణ, స్వామి, కేజీయ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో టెన్త్ చదువుతున్న విద్యార్థులకు టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో శనివారం పరీక్ష సామగ్రి ప్యాడ్లు, పెన్సిళ్లు, ఎరేజర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీఓస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గగ్గూరి బాలకృష్ణ, నరసింహారావు, పసుమర్తి అపర్ణ, సాదిక్ పాషా, శ్రీనివాస్, సీతారాములు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

పినపాక: గ్రామపంచాయతీ కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలని టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు ఆర్.మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పంచాయతీ కార్మికులతో కలిసి మండల పరిషత్ అధికారి సునీల్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. పంచాయతీలకు సంబంధం లేకుండా ప్రభుత్వమే ప్రతి నెలా ఒకటో తారీకు కార్మికుల జీతాలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇళ్లను పటిష్టంగా నిర్మించాలి


చంద్రుగొండ: ప్రభుత్వం అర్హులైన పేదలకు మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పటిష్టంగా నిర్మించాలని సీపీఎం నాయకులు కోరారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్మాణదశలో ఉన్న ఇందిరమ్మ మోడల్ ఇంటిని నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పిల్లర్లు, బీమ్‌లతో ఇంటి నిర్మాణాలు చేయాలని డిమాండ్ చేశారు. నిర్మాణానికి అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించాలన్నారు. కార్యక్రమలో పార్టీ నాయకులు పెద్దిని వేణు, రాయి రాజా, చల్లపల్లి రాజా, దాసరి సీతారాములు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠ


ఆలయంలో పూజలు చేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, తదితరులు

అశ్వాపురం: మండల పరిధిలోని గొందిగూడెం గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత నారాయణ స్వరూప వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి యంత్ర సహిత జీవ ధ్వజ స్తంభ ప్రతిష్ఠ మహోత్సవం శనివారం భక్తి శ్రద్ధలతో కన్నుల పండువగా నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మాజీ సర్పంచ్ పాయం భద్రమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, గాదె కేశవరెడ్డి, పాయం సర్వేశ్వరరావు పూజలు చేశారు.

సస్పెన్షన్ ఎత్తివేయాలని నిరసన


చంద్రుగొండ: సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భద్రాచలంటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా శాసనసభలో బీఆర్ఎస్ సూర్యాపేట శాసన సభ్యుడు జగదీష్ రెడ్డిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని అంబేడ్కర్ సెంటర్‌లో పట్టణ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై నిలదీస్తున్న ప్రజాప్రతినిధులపై ఇలా సస్పెన్షన్ వేయడం సరైంది కాదని విమర్శించారు. విధానం కాదన్నారు. ఈ కార్యక్రమంలో రేపాక పూర్ణచందర్రావు, రామకృష్ణ, సూరిబాబు, ప్రకాష్, కృష్ణ, నానిపల్లి శ్రీను, మోహన్ రావు, రవికిరణ్, బద్ది బాబి, నాగేశ్వరరావు, ప్రదీప్, సీతామహాలక్ష్మి, లక్ష్మి, రాణి, రవి కుమారి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

చర్ల: అసెంబ్లీ సాక్షిగా ప్రజల పక్షాన అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీసినందుకు ఎమ్మెల్యే జగదీశ్వరెడ్డిని సస్పెండ్ చేశారని, తక్షణమే ఆయనపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సెంటర్‌లో ఆందోళన నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కోకన్వీనర్ ఐనవోల్ పవన్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గీదా కోదండరామయ్య నాయకులు ఎస్‌డీ అజీజ్, దినసరపు భాస్కర్‌రెడ్డి, సత్యనారాయణరాజు, రామరాజు, కాకి అనీల్, పంజా రాజు పాల్గొన్నారు.

చంద్రుగొండ: బీఆర్ఎస్ శాసనసభ్యుడు జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఆ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం దహనం చేశారు. ప్రధాన సెంటర్‌లోని జాతీయ రహదారిపై ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆందోళనలో పార్టీ నాయకులు కొడకండ్ల వెంకటరెడ్డి, దార వెంకటేశ్వరరావు, నురుకుళ్ళ సత్యనారాయణ, మెడా మోహన్‌రావు, సత్తి నాగేశ్వరరావు, భూపతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.